క్లుప్తంగా

ఏసుక్రీస్తు జననం లోకానికి రక్షణ



దైవ సందేశం ఇస్తున్న ఫాదర్ ఇన్నయ్య

కారంచేడు: ఏసుక్రీస్తు జననం లోకానికి రక్షణ అని రెవరెండ్ ఫాదర్ ఇన్నయ్య అన్నారు. మండల కేంద్రమైన కారంచేడు అంబేడ్కర్ కాలనీ సమీపంలో నెలవైన లూర్దుమాత దేవాలయ ఉత్సవ తిరునాళ్లు ఆదివారంతో ముగిశాయి. ఈనెల 9వ తేదీ నుంచి విజయవాడ గుణదల మేరీమాత ఉత్సవాల మాదిరిగానే ఈ ప్రాంతంలో కారంచేడులో మరియమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే కారంచేడులో నిర్వహించిన ఈ ఉత్సవ తిరునాళ్లకు ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలలోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన అనేక మంది చర్చిల ఫాదర్లు ఈ ప్రత్యేక ప్రార్థనలకు హాజరై దైవ సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఫాదర్లు విజయ్‌సందీప్‌రెడ్డి, తంబీ, రవి, ఏసురత్నం, డేవిడ్, మేఘ పాల్గొన్నారు.

నేడు యద్దనపూడిలో ఆసరా చెక్కుల పంపిణీ

యద్దనపూడి: వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొనున్నట్లు పర్చూరు పార్టీ కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని వారు కోరారు.

ఆశ్రమ నిర్మాణానికి విరాళం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో నిర్మాణం జరుపుకుంటున్న అమ్మ అనాథ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి ఆదివారం దాతలు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. శింగరకొండపై గల నాయీబ్రాహ్మణ అన్నదాన సత్రం అధ్యక్షుడు జాగర్లమూడి వెంకటేశ్వర్లు ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి నగదును ఆశ్రమ నిర్వాహకుడు గుంటుపల్లి చందు దంపతులకు అందచేశారు.

కార్నియా దానం

అద్దంకి: పట్టణానికి చెందిన గనుపూడి నరేంద్ర తండ్రి వెంకటేశ్వర్లు మృతిచెందాడు. ఆయన కళ్లలోని కార్నియాను కుటుంబ సభ్యుల ఆమోదంతో చుందూరి రామారావు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శంకర్ కంటి వైద్యశాల వైద్యులు కళ్లలోని కార్నియాను సేకరించి ఐ బ్యాంకు ఆదివారం అందజేశారు. ఒకరి నేత్రదానం ఇద్దరికి అంధులకు కంటి చూపు ప్రసాదిస్తుందని, మృరణించిన తరువాత కట్టెల్లో కాలిపోయో కళ్లను మరో ఇద్దరికి ఉపయోగపడే విధంగా దానం చేయించాలని శంకర్ కంటి వైద్యశాల వైద్యులు చెప్పారు.

ఉపాధ్యాయుడికి గాయాలు

మార్టూరు: జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గాయపడ్డాడు. ఈఘటన ఆదివారం సాయంత్రం స్థానిక ఇంటూరి ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగింది. ఏఎస్ఐ మెహబూబ్ బాషా వివరాల మేరకు.. యద్దనపూడి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పాలపర్తి శ్రీనివాసరావు సాయంత్రం చిలుకలూరిపేట నుంచి మార్టూరు వైపు బైకుపై వస్తున్నాడు. అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న ఇన్నోవా వాహనం శ్రీనివాసరావు బైకును వెనుక నుంచి ఢీకొట్టింది. గాయపడిన శ్రీనివాసరావును 108 సిబ్బంది నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఏఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

చీరాల రూరల్: ప్రకాశం, పల్నాడు జిల్లాల స్థాయిలో కారుణ్య సేవాసమితి ఆధ్వర్యంలో కొత్తపేటలోని రావి జయలక్ష్మి, సుబ్బారాయుడు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నాన్ మెడలిస్ట్ డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం రాత్రితో ముగిశాయి. ఈ పోటీలలో ఉభయ ప్రకాశం, పల్నాడు జిల్లాలకు చెందిన ఎంపిక చేసిన 30 (ఆహ్వాన) క్రీడా జట్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాయి. పోటీలలో విజేతలుగా రవికుమార్-చరణ్, కిరణ్-అనిల్, కృష్ణారెడ్డి-రహీం, బాలాజీ-రామ్‌చరణ్‌లు నిలిచారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథులుగా హాజరైన కారుణ్య సేవా సమితి సెక్రటరీ గోవర్ధన్ మాస్టర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమయూన్ కబీర్ చేతులు మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

జే.పంగులూరు: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో ఆదివారం రోటరీ భవనంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి 100 మంది హాజరైనట్లు రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతురావు, షేక్ కాలేషావలి తెలిపారు. 45 మందికి శుక్లాల ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ణయించారని, వారిని సోమవారం కాకాని శంకర్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. డాక్టర్ పద్మప్రియ, డాక్టర్ చింతన్ రోగులను పరీక్షించారు., క్లబ్ పంగులూరు కోశాధికారి గుర్రం ఆంజనేయులు, రోటరీ సభ్యులు సుబ్బారావు, బాచిన రామారావు, వెంకటసుబ్బారావు, పోలిశెట్టి సీతారామయ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిరస్మరణీయుడు



దళిత వాడల్లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానాలు అందిస్తున్న నాయకులు



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న అంబేడ్కర్ కాంస్య విగ్రహం

- నేడు రాజ్యాంగ నిర్మాత కాంస్య విగ్రహం ప్రారంభం
- చీరాలలో అంబేడ్కర్‌కు ఘనమైన నివాళి
- కాంస్య విగ్రహం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కరణం, వెంకటేష్

చీరాల: చీరాల అంటే ఉద్యమాలకు పురిటిగడ్డగా పేరుంది. చీరాల కేంద్రంగా అనేక దళిత ఉద్యమాలు కొనసాగాయి. ముఖ్యంగా కారంచేడు మారణకాండలో చీరాల కేంద్రంగా జాతీయస్థాయి ఉద్యమం కొనసాగింది. ఉమ్మడి రాష్ట్రం, దేశంలోనే పెద్ద ఎత్తున పేరుగాంచిన దళిత మహాసభ కత్తి పద్మారావు ఆధ్వర్యంలో చీరాలలోనే పురుడు పోసుకుంది. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి, వర్ధంతి వేడుకలను చీరాల్లో పెద్ద పండుగగా నిర్వహిస్తారు. చీరాలలో పదుల సంఖ్యలో ఉన్న దళిత వాడల నుంచి డప్పు వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ముక్కోణం పార్కు సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పిస్తారు. అటువంటి చరిత్ర కలిగిన చీరాలలో 1974లో ముక్కోణం పార్కు సెంటర్‌లో కాంక్రీట్‌తో మొట్టమొదటిగా చీరాల్లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం ఏడు అడుగులు మాత్రమే ఉండి పురాతన విగ్రహంగా మారింది. దీంతో అనేక మంది అంబేడ్కర్ వాదులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు పాత విగ్రహస్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని అనేకసార్లు ఎమ్మెల్యే కరణం బలరాం, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లకు వినతి పత్రాలు అందించారు. వెనువెంటనే స్పందించిన వారు కాంస్య విగ్రహం ఏర్పాటుకు కౌన్సిల్ అజెండాలో పెట్టి ఆమోదించారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ.30 లక్షలు కేటాయించి పన్నెండున్నర అడుగులు కలిగిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాటుగా విగ్రహానికి నివాళులర్పించేందుకు స్టీల్ రెయిలింగ్, గ్రీనరీ, వాటర్ ఫౌంటేన్, విద్యుత్ లైటింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశారు దీనిలో భాగంగా నేడు సోమవారం ముఖ్య అతిథుల మధ్య ఘనంగా ప్రారంభించనున్నారు. దీంతో దళిత, ప్రజాసంఘాలు, అంబేడ్కర్‌వాదులు, ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చాలా కాలంగా నెరవేరిన కల..
చీరాలలో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని పలుమార్లు దళిత, గిరిజన, ప్రజాసంఘాలు విన్నవించాయి. గతంలో పనిచేసిన పాలకులు మాత్రం తమ అవసరాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారు. రాజ్యాంగ నిర్మాత కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం మరిచారు. ప్రపంచానికే దిక్సూచి అయిన అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.30 లక్షలతో జీవకళ ఉట్టిపడేలా విగ్రహాన్ని ఏర్పాటు చేశాం.
– కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్యే



చీరాలకు ఇదో మైలురాయి..
రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం చీరాల చరిత్రలో మైలురాయి. ఉద్యమాలకు నెలవైన చీరాలలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం. చీరాల చరిత్రలో నూతన అధ్యాయంగా అంబేడ్కర్ కాంస్య విగ్రహం నిలుస్తుంది. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ అందరివాడు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో అందరూ పాల్గొనాలని కోరుతున్నా.
– కరణం వెంకటేష్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త

ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



అద్దంకిలో ప్రత్యేకాలంకరణలో కన్యకాపరమేశ్వరీ అమ్మవారు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కరణం



పూజలు చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త వెంకటేష్



ఆలయ ప్రాంగణంలో హోమం చేస్తున్న భక్తులు

చీరాల అర్బన్: వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంతబజారులోని అమ్మవారి దేవాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి సహస్ర ఘటాభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లు పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటి అధ్యక్షులు గుంటూరు మాధవరావు, సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రాన్ని అందించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు, దేవస్థాన కమిటి సభ్యులు పాల్గొన్నారు. అలానే పేరాలలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

వేటపాలెం: స్థానిక వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణలో ప్రత్యేక హోమాలు చేశారు.

అద్దంకి రూరల్: కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అద్దంకిలోని కన్యాకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలు చేపట్టారు. ప్రత్యేంగా అలంకరించిన అమ్మవారు భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

ధన్యజీవి చిదంబరశాస్త్రి



చిదంబరశాస్త్రికి స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు

చీరాల అర్బన్: అయోధ్య భవ్య, దివ్య రామ మందిర నిర్మాణంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠలో యంత్ర స్థాపనలో కీలకపాత్ర వహించిన చీరాల వాసి అన్నదానం చిదంబరశాస్త్రి ధన్యజీవి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కొత్తపేటలోని ఓంకార క్షేత్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. వేదమంత్రాలతో ఆయనకు స్వాగతం పలికారు. యంత్రస్థాపనకు 9 సంవత్సరాల అకుంఠిత దీక్షతో 14 కోట్ల జపం, తర్పణ చేశారన్నారు. అంతటి అదృష్టం చీరాల వాసి అయిన అన్నదానం చిదంబరశాస్త్రికి దక్కడం ఆయన పూర్వజన్మ ఫలం అని అన్నారు.

టార్పాలిన్ పట్టలు పింపిణీ



టార్పాలిన్ పట్టలు అందుకున్న యానాదులు

వేటపాలెం: మండల పరిధిలోని కఠారివారిపాలెం గ్రామం శివారులో పూరి గుడెసెల్లో నివాసం ఉంటున్న 25 యానాది (ఎస్టీ) కుటుంబాలకు మార్పు సేవా సంస్థ ఆధ్వర్యంలో టార్పాలిన్ పట్టలు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మార్పు గ్రెగోరి మాట్లాడుతూ సముద్ర తీరం వద్ద నిరుపేదలైన యానాదులు తాటాకు గుడారాలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరికి సంస్థ ద్వారా టార్పాలిన్ పట్టలు అందించి వారి గుడిసెలపై కప్పామన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ మార్పు విన్సెంట్ పాల్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు చూగూడి సురేష్, దేవరపల్లి దిలీప్, సంస్థ కోఆర్డినేటర్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

గుడిపాడులో రేపు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

బల్లికురవ: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపు మంగళవారం ఎస్ ఎల్ గుడిపాడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి షేక్ రమీజ్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటలనో తెలిపారు. మొదటి విడతలో శిభిరానికి వచ్చిన రోగులు కేసు షీట్ రిపోర్టులతో రావాలని రోగులు చూపించుకోవచ్చన్నారు. ల్యాబ్ పరీక్షలతో రోగులకు అవసమైన వైద్యం, మందులు అందజేస్తామని శిబిరాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

సంతమాగులూరు (అద్దంకి): పుస్తక పఠనంతో విజ్ఞానం కలుగుతుందని లైబ్రేరియన్ విజయభాస్కరరెడ్డి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం ఆయన చదవడం మాకు ఇష్టం కార్యక్రమానిన నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థులకు వివిధ రకాలపైన పుస్తకాల గురించి తెలియపరచారు. ఆయా పుస్తకాలను చదవడం ద్వారా కలిగే విజ్ఞానం గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



టాలెంట్ టెస్ట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 10వ తరగతి చదువుతున్న 67 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారయణ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించేదుకే టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన తండ్రి మాజీ సర్పంచ్ ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బోడెంపూడి రామ్మూర్తి జ్ఞాపకార్థం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంకొల్లు, అద్దంకి మండలాల్లో విడివిడిగా పరీక్ష నిర్వహిస్తామన్నారు. మండలానికి ఐదుగురు మంచి ర్యాంకులు వచ్చిన విద్యార్థులను గుర్తించి, మూడు మండలాలకు కలిపి 15 మందికి రెండేళ్లపాటు రూ. 10 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికి మూడు మండలాలకు కలిపి 253 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. పంగులూరు పరీక్ష కేంద్రంలో టాలెంట్ టెస్ట్ చీఫ్ కె వీరాంజినేయులు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, జానకి, విద్యాదాత వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహించారు. పరీక్షను విశ్రాంత ఉపాధ్యాయులు కరి కమలేశ్వరరావు, గోరంట్ల హరిబాబు, ఆవుల హనుమంతరావు, తగిరిశ వీరాంజనేయులు, కరి బ్రహ్మం నిర్వహించారు.

గ్రామదేవతలకు పూజలు

బల్లికురవ: మాఘమాసం ఆరంభంతోపాటు సూర్యభగవానుడికి ఇష్టమైన మొదటి ఆదివారం సందర్భంగా గ్రామదేవతలతోపాటు, గృహాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేపట్టారు. బల్లికురవ, గుంటుపల్లి, కొత్తపాలెం, వల్లాపల్లి, చెన్నుపల్లి, కొణిదెన, నక్కబొక్కలపాడు గ్రామాల్లో పోలేరమ్మ,అంకమ్మ ఆలయాల్లో ఈర్లకొండకు దిగువ భాగంలో ఉన్న ఈర్లగంగమ్మ వద్ద తమ మొక్కులు తీర్చుకున్నారు.

చిన్ననాటి స్నేహితుడికి ఆర్థిక సాయం



రబ్బానికి నగదు అందిస్తున్న పూర్వవిద్యార్థులు

చినగంజాం: అనారోగ్యం కారణంగా ఆదాయ మార్గాలను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందిపడుతూ తన కుమారుడిని చదివించుకోలేని స్థితిలో ఉన్న చిన్ననాటి స్నేహితుడి కుటుంబాన్ని తోటి విద్యార్థులు ఆదుకున్నారు. చినగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980–81లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తమ తోటి చిన్ననాటి స్నేహితుడు షేక్ రబ్బాని కుమారుడు షేక్ అఖిల్ ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నాడు. రబ్బాని ఆరోగ్యం సరిగా లేక ఆదాయం కోల్పోయి కుమారుడు చదువును కొనసాగించలేని పరిస్థితిలో తన చిన్ననాటి స్నేహితులను ఆర్థిక సాయం కోరాడు. ఇందులో భాగంగా స్పందించిన పూర్వ విద్యార్థులు ఆదివారం రబ్బాని ఇంటికి వెళ్లి రూ.25 వేలు అందించారు. కార్యక్రమంలో చుండూరి వెంకటేశ్వరరావు, మోటుమర్రి వెంకటేశ్వరరావు, శిఖరం కోటయ్య, సురేష్‌లు పాల్గొన్నారు.

కత్తి పద్మారావుపై అనుచిత వ్యాఖ్యలు తగవు

చీరాల రూరల్: దళితుల ఆరాధ్య దైవం, కారంచేడు మారణ కాండలో అశువులు బాసిన మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన డాక్టర్ కత్తి పద్మారావుపై ఆర్ఎస్ఎస్ వాదులు సోషల్ మీడియాలో చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కారంచేడు మృత వీరుల బాధిత సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం విజయనగర్ కాలనీలోని కారంచేడు మృతవీరుల రుధిర క్షేత్రం దగ్గర మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ వాదులు బీజేపీ అండతో ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో భాస్కరరావు, సుబ్బారావు, దుడ్డు సుందరరావు, వెంకటస్వామి పాల్గొన్నారు.

దేవాంగుల అభ్యున్నతికి పూర్తి సహకారం



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త వెంకటేష్

- దేవాంగ కళ్యాణ మండపం ప్రారంభం
- పాల్గొన్న ఎమ్మెల్యే కరణం, సమన్వయకర్త వెంకటేష్



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న వెంకటేష్

చీరాల టౌన్: దేవాంగుల అభివృద్ధికి అండగా ఉండటంతో పాటుగా అన్నీ విధాలుగా దేవాంగుల అభ్యున్నతికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోని దేవాంగపురి గ్రామంలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవాంగ నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కరణం, వెంకటేష్‌లు హాజరై పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నూతన దేవాంగ కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో ఉన్న దేవాంగుల సంక్షేమం, అభివృద్ధికి పూర్తి సహకారం అందించామన్నారు. అన్నీ సామాజిక వర్గాలు ఐక్యంగా ఉంటేనే అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు. గత నాలుగున్నరేళ్ల కాలంలో చీరాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బేరీజు చేసుకోవాలన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేశామని తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలకు అండగా ఉండటంతో పాటుగా ప్రభుత్వ పరంగా చేయూతనందించి అభివృద్ధికికి కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో శాంతి, ప్రశాంతత నెలకొల్పి ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలుస్తున్న వైఎస్సార్ సీపీకి అందరు అండగా నిలవాలని, సంక్షేమ పథకాలు అందరికి అందించిన ఘనత సీఎం వైఎస్ జగనన్నకే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, దేవాంగ ప్రముఖులు డాక్టర్ సజ్జా రవీంద్రబాబు, సజ్జా హేమలత, జి.బాలసుబ్రమణ్యం, ఎల్.వెంకటేశ్వర్లు, జి.వెంకయ్య, కె.మోహనరావు, బి.పరమేష్, కె.శ్రీనివాసరావు, బి.బాలనాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కార్యాలయ భవనం ప్రారంభం..

వేటపాలెం: రామన్నపేట శివారులో వేంచేసియున్న కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో రూ. 3 లక్షలతో నిర్మించిన నూతన కార్యాలయం భవనాన్ని నియోజవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ ఆదివారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో జీవీఎల్ కుమార్ మాట్లాడుతూ భక్తురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి రూ. 3 లక్షల నిధులతో నూతనం భవనం నిర్మించారని తెలిపారు. వెంకటేష్ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కంచి సాంబిరెడ్డి, జిడుగు మస్తాన్, ఆవుల అశోక్, పులి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామస్వరాజ్యం

- 'పల్లె పల్లెకు హనిమిరెడ్డి' కార్యక్రమం
- సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన హనిమిరెడ్డి



సచివాలయ ప్రారంభోత్సవంలో పూజలు చేస్తున్న చిన హనిమిరెడ్డి

మేదరమెట్ల: గ్రామ, వార్డు సచివాలయాలతో మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం వచ్చిందని అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలో 'పల్లెపల్లెకు హనిమిరెడ్డి' కార్యక్రమాన్ని హనిమిరెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన హనిమిరెడ్డికి గ్రామస్తులు అడుగడుగునా పూలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చేందుకు గాను సీఎం జగన్ గ్రామాలలో సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి 50 గృహాలకు ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా, కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండేలా సుపరిపాలనను అందిస్తున్నారని చెప్పారు. మళ్లీ సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను సీఎం చేయాలని కోరారు. అద్దంకిలో ఎమ్మెల్యేగా నాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల విజయవీణ, జెడ్పీటీసీ టీ.రమణమ్మ, దామా సుబ్బారావు,పీ.లక్ష్మీ శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అజరామరం యోగి వేమన కవిత్వం



మాట్లాడుతున్న సాహితీవేత్త బ్రహ్మారెడ్డి

చీరాల అర్బన్: సమాజంలోని అసమానతలు, మూఢ నమ్మకాలు, మంచి చెడులను పామరులు సైతం అర్థం చేసుకునేలా రచనలు చేసిన ప్రజాకవి యోగి వేమన రచనలు అజరామరం అని బత్తుల సర్వీస్ ట్రస్ట్ అధ్యక్షుడు, సాహితీవేత్త బత్తుల బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం చీరాలలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన సాహితీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో వర్షానికి తడవని వ్యక్తి, యోగి వేమన పద్యం వినని వారుండరని అన్నారు. ఆయన రచనలు అందరికి అర్థమయ్యేలా ఉంటాయన్నారు. అనంతరం ఆయనను సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు జీ హరిహరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఎ.నాగవీరభద్రాచారి, ఈసీ మెంబర్ మునిరుల్లాఖాన్, ఎం.కోటేశ్వరరావు, మణి, రవీంద్రనాథ్ తదతరులు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

కారంచేడు: జూదం ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కే సురేష్ వివరాల మేరకు.. ఆదివారం మండలం కేంద్రమైన కారంచేడు కొలిమి బజారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో సిబ్బందితో కలసి దాడి చేశారు. అక్కడ పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1190లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.